# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం | 31 | జూలై | 2025 | పేజీలు: 6





### ప్రతి ఒక్కరికీ

# ఆధార్ కార్డు తప్పనిసరి

#### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూలై 30 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు ఉండేలా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో ఆధార్ నమోదు ప్రగతిపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలందరికీ ఆధార్ అనేది అవసరమని, ఆధార్ లేని వారిని గుర్తించి, వీలైనంత త్వరగా వారి నమోదు పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన పత్రాల వివరాలు స్పష్టంగా తెలియజేయాలని, విద్యాసంస్థలు, అంగన్వాడి కేంద్రాల్లో ఆధార్ లేని పిల్లల వివరాలు సేకరించి వారికి కార్డులు జారీ చేయాలని ఆదేశించారు. శిశువులు పుట్టిన వెంటనే ఆసుపత్రుల యాజమాన్యాలు తల్లిదండ్రులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందించి, ఆధార్ కోసం నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. మారుమూల గ్రామీణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, అధిక జనాభా కలిగిన పంచాయతీలను గుర్తించి ఆధార్ కేంద్రాలను పెంచాలని సూచించారు. బ్యాంకుల్లో ఆధార్ కేంద్రాల విస్తరణపై దృష్టి సారించాలని తెలిపారు. నూతన ఆధార్ కార్డులు మాత్రమే కాదు, ఇప్పటికే ఉన్న కార్డుల వివరాలు సరిగ్గా ఉండేలా అప్డేట్ చేసుకోవడం కూడా అవసరం. త్వరలోనే నియోజకవర్గ స్థాయిలో మెగా ఆధార్ సహాయక శిబిరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ వివరించారు. ఆధార్ జారీ ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం ఉండకూడదని, అప్డేట్ లేదా జారీ కొరకు అధిక ఛార్జీలు వసూలు చేయరాదని హెచ్చరించారు. ఈ దిశగా అధికారుల నియంత్రణ అవసరమని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, యుఐడిఎఐఆర్ఒ ఆఫీస్ హైదరాబాద్ అసిస్టెంట్ మేనేజర్ శోభన్, ఎల్డిఎం రామ్ గోపాల్, ఈడిఎం నదీం, తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

### అర్హులైన వారు కార్డు రాకుంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

2

ఇచ్చోడలో ఎమ్మెల్యేతో కలిసి రేషన్ కార్డుల పంపిణీ



6

### గ్రామాలను సందర్శిస్తూ

# విపిఓ విధానాన్ని అమలు చేయాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

### ఆకాంక్షిత నుండి అభివృద్ధి వైపుకు తీసుకువెళ్లేలా

# అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

6



## ఎంజిఎన్ఆర్ఇజిఎస్, సిబ్బందికి పంచాయతీ సెక్రటరీలకు రివ్వు మీటింగ్

### సిర్పూర్ (టి)ఎంపీడీవో పి. సత్యనారాయణ



**సిర్పూర్ టౌన్ , జూలై 30 (ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలం మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి పి.సత్యనారాయణ అధ్యక్షతన పంచాయతీ సెక్రెటరీ లకు,ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బందికి రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి ఎంపీడీవో పి సత్యనారాయణ మాట్లా డుతూ!పీఎం ఆవాస్, శానిటేషన్, ఇందిరమ్మ ఇండ్లు, విద్యుత్ మార్కింగ్ స్టేట్మెంట్,వానమహొత్సవం అదేవిధంగా ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ సమస్యలను పంచాయతీ సెక్రటరీలు, ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ ఉద్యోగుల అవగాహన కలిగి ఎప్పటికీ అప్పుడు పరిష్కరించాలని అన్నారు. పాలన పాటించి స్థానికంగా గ్రామాలలో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించా లని,ప్రజలకు అందుబాటు లో ఉండి సేవలు చేయాల ని,పారదర్శకతతో జవాబు దారితనంతో విధులు నిర్వహించాలని అన్నారు.

## ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో సత్యనారాయణ



**సిర్పూర్ టౌన్, జూలై 30 (ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని నావేగావ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎంపీడీవో పి. సత్యనారాయణ అస్మికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయులు,సిబ్బంది విద్యార్థుల అటెండెన్స్ రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, ప్రతిరోజు మెనూ ప్రకారం వడ్డించలని అన్నారు.పాఠశాల పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని,మధ్యాహ్న భోజన కార్మికులు శుభ్రత పాటించి స్వచ్ఛమైన వంటలు చేయాలని ఉపాధ్యాయులు సిబ్బంది సమయ పాలన పాటించి పారదర్శకతతో జవాబు దారితనంతో విధులు నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు,శరీర పరిశుభ్రత ఆరోగ్యం గురించి అవగాహన కల్పించాలని అన్నారు. మధ్యాహ్న భోజన సరుకుల స్టాక్, గదిని పరిశీలించి,కిచెన్ రూమ్ శుభ్రంగా ఉంచుకో వాలని అన్నారు.అదే విధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు కన్స్ట్రక్షన్ ప్రారంభించా లని కోరారు.



# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

### అర్హులైన వారు కార్డు రాకుంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

### ఇచ్చోడలో ఎమ్మెల్యేతో కలిసి రేషన్ కార్డుల పంపిణీ

**ఇచ్చోడ రూరల్, , జూలై 30 (ప్రజాజ్యోతి):** రేషన్ కార్డుల పంపిణీ నిరంత ర ప్రక్రియ అని, రేషన్ కార్డు రానివారు మళ్లీ దరఖాస్తు చేసు కోవచ్చని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఇచ్చోడ , బోథ్ మండలం లోని రైతువేధిక లోలో బుధవారం ఏర్పాటు చే సిన కొత్త రేషన్ కార్డుల పంపి ణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ నియోజక వ ర్గం శాసన సభ్యులు అనిల్ జా దవ్ ముఖ్య అతిథులుగా పా ల్గొని లబ్దిదారులకు రేషన్ కా ర్డుల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ శాసన సభ్యు లు అనిల్ జాదవ్ మాట్లాడు తూ రేషన్ కార్డుల పంపిణీ కా ర్యక్రమం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన వారికి రేషన్ కా ర్డులు రాకపోతే దరఖాస్తులు





చేసుకోవాలని తెలిపారు. రేషన్ కార్డులు వలన పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ఆన్నారు.ప్రభుత్వం దొడ్డు బియ్యం కాకుండా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, ల బ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆన్నారు. ఎవరైనా రేషన్ బియ్యాన్ని అమ్మితే వారి రేషన్ కార్డును రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అర్హులై న లబ్దిదారులు ఆడిషన్స్, కొత్త కార్డులు ఇచ్చోడ 152, సిరికొండ 61. మొత్తం 213 ,బోథ్ 73, నెరడిగొండ 35, సొనాల 104, మొత్తం 212లబ్దిదారులకు కలెక్టర్, ఎంఎల్ఏ, అదనపు కలెక్టర్, లైబ్రరీ ఛైర్మెన్ మల్లెపూల నర్సయ్య, ఆత్మ ఛైర్మెన్ రాజుయదవ్, ఏఎంసి ఛైర్మెన్ గంగారెడ్డిలు రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు. ఆర్డీవో స్రవంతి, ఎమ్మార్వో సుభాష్ చందర్, ఎంపిడిఓ, రెవెన్యూ , పౌర సర ఫరాల శాఖ అధికారులు, లబ్ధి దారులు తదితరులు పాల్గొ న్నారు.

# రాత్రివేళల్లో అక్రమ నిర్మాణాలు

### చెన్నూరు మున్సిపాలిటీ ఖాళీ స్థలాల కబ్జాకు యత్నం

### ఎమ్మార్పిఎస్ ముసుగులో పలువురి ఆగడాలు

**చెన్నూరు, జూలై 30 (ప్రజాజ్యోతి):** ఖాళీ స్థలాలే లక్ష్యంగా చేసుకొని పట్టణానికి చెందిన పలువురు ఎమ్మార్పిఎస్ నాయకులు ఖబ్జాలకు పాల్పడు తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెన్నూరు మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలనీలో గల ఓ స్థలంలో బుధవారం రోజున రాత్రివేళ పలువురు ఎమ్మార్పిఎస్ నాయకులు అక్రమ షెడ్డు నిర్మాణం చేపడుతున్నట్లుగా ఓ వీడియో సామజిక మాద్యమంలో చక్కర్లు కొట్టగా, ఎమ్మార్పిఎస్ నాయకుల తీరుపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత కొంతకాలంగా పట్టణానికి చెందిన బాసిం గాల భద్రయ్య స్థలంపై కన్నేసిన ఓ అధికారపార్టీ నేత ఎమ్మార్పిఎస్ నాయ కులను అడ్డం పెట్టుకొని ఖాళీ స్థలాలను కబ్జా చేసేందుకు గానూ రాత్రివేళల్లో



షెడ్డు నిర్మాణం చేపడుతున్నారని, కాసులకు కక్కుర్తి పడి పలువురు ఎమ్మార్పి ఎస్ నాయకులు భూతగదాల్లో తలదూరుస్తూ అమాయక ప్రజలను తీవ్ర ఇబ్బం దులకు పాల్పడుతున్నారని, ఇప్పటికైనా ఇలాంటి వారిని గుర్తించి సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# నేడు ఖానాపూర్ ఆత్మ చైర్మన్‌గా గాడుపు సత్యనారాయణ ప్రమాణ స్వీకారం

### హాజరుకానున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

### ఎంపిక పట్ల తాలూకా వాసుల హర్షం

**ఖానాపూర్ జూలై 30 (ప్రజాజ్యోతి)**

అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో నామినేట్ పోస్టులు ఒకటొకటిగా ప్రకటిస్తున్న ధర్మీల ఖానాపూర్ పాత తాలూకా నాలుగు మండలాలకు సంబంధించిన ఆత్మ చైర్మన్ గా స్నేహశీలి వివాద రహితుడు ఆజాతశత్రువుగా ప్రజల్లో కలివిడిగా మెలిగే రైతు బిడ్డ పట్టణవాసి గాడ్పు సత్యనారాయణ (తోట సత్యం) ఆత్మ చైర్మన్ గా పదవి వరించింది.ఈ మేరకు గురువారం స్థానిక ఎమ్మెల్యే ఆదివాసి పోరు బిడ్డ బొజ్జు పటేల్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆత్మ కార్యవర్గం ప్రమాణ స్వీకారం కానుంది దశాబ్దల కాలంగా విద్యార్థి నాయకుడిగా ఎదిగిప్రజా నాయకుడిగా మెలిగిమాజీ ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు గా పని చేసిన అనుభవంతో పాటు



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుగా పేరుగాంచిన తోట సత్యం ను ఆత్మ చైర్మన్ గా ఎంపిక చేసిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ను పాత తాలూకా వాసులు సము చిత స్థానం కల్పించారని హర్షం వ్యక్తం చేస్తున్నారు అయితే పాత తాలూకా ఖానాపూర్ కడెం పెంబి దస్తురాబాద్ మండలాలకు వ్యవసాయ రైతు సంక్షేమ నికి సంబంధించిన ఆత్మ కార్యవర్గంలో మండలానికి 5గురి చొప్పున సభ్యులతో పాటు వ్యవసాయ శాఖకు ఆత్మకు సంబంధించిన అధికారుల సమూహంలో కార్యవర్గం ఏర్పడనుంది గురువారం జరిగే ఆత్మ చైర్మన్ తో పాటు కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

### ఎమ్మెల్యే బొజ్జుపటేల్‌కు రుణపడి ఉంటా

వ్యవసాయ శాఖ రైతాంగానికి సంబంధించిన ఆత్మ చైర్మన్ గా నన్ను నమ్మకంతో నియమించిన స్థానిక శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ కు రుణపడి ఉంటానని రైతు బిడ్డగా వ్యవసాయానికి సంబంధించిన సమస్యలు తెలిసిన వ్యక్తిగా తన వంతు సేవలనురైతులకు సాయ శక్తుల కృషి చేస్తానని మనసా వాచా కర్మణా రైతు సంక్షేమంతో పాటు పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి సేవ చేస్తానని తోట సత్యం అన్నారు.

# అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలకు సిరికొండ బీఆర్ఎస్ పార్టీ నేతలు వినతి



**సిరికొండ, , జూలై 30 (ప్రజాజ్యోతి):**సిరికొండ మండల కేంద్రంలోని గత ప్రభుత్వంలో మం జూరై అర్ధాంతరంగా నిలిచిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మా ణం పూర్తి చేయాలని సిరికొండ మండల బి ఆర్ ఎస్ పార్టీ నా యకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం మాజీ స ర్పంచ్ పెంటన్న, మాజీ ఉప సర్పంచ్ తోకల చిన్న రాజన్న, సామాజిక కార్యకర్త గుగ్గిల్లస్వా మి లు ఇచ్చోడ మండల కేం ద్రంలోని రైతు వేదికలో జిల్లా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్ర మానికి వచ్చిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ ఎమ్మెల్యే అని ల్ జాదవ్ లను కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు. వెంట నే ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ను త్వరలోనే మళ్లీ టెండర్ వేసేలా చర్యలు తీసుకుంటామని, లబ్ధిదారులు నేరుగా ఇళ్లు కట్టుకుంటే వారికి బిల్లులు వస్తాయని కలెక్టర్ ల బ్ధిదారులకు సూచించారు. ల బ్ధిదారులు నేరుగా ఇల్లు కట్టు కుంటే వారికే బిల్లు చేయించి ఇస్తామని కలెక్టర్ లబ్ధిదారుల కు హామీ ఇచ్చారు. కలెక్టర్ కు పార్టీ నాయకులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ పెంట న్న, మాజీ ఉపసర్పంచ్ తోకల చిన్న రాజన్న, సామాజిక కార్య కర్త గుగ్గిల్ల స్వామి, నరేష్, డ బుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు గంగన్న పాల్గొన్నా రు.

# సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్



**ఇచ్చోడ రూరల్, జూలై 30 (ప్రజాజ్యోతి):** వర్షాలు విస్తారంగా కురుస్తున్న దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్ర బలే అవకాశం ఉందని, వైద్య సిబ్బంది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాథో డ్ నరేందర్ అన్నారు. బుదవా రం ఇచ్చోడ మండల కేంద్రంలో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆయన ఆకస్మికం గా సందర్శిం చి తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా వైద్యాధికారి డా క్టర్ నరేందర్ రాథోడ్, ఆస్పత్రి లోని రికార్డులను, ల్యాబో రెట రీ, ఫార్మసీ, ప్రసూతి వార్డులను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవల పై ఆరాతీ శారు. సీజనల్ వ్యాధుల ని యంత్రణ కోసం జాగ్రత్త వహిం చాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందిస్తూ వ్యాధుల పట్ల పర్యవేక్షిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి డాక్టర్ కి రణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నా రు.

# "ఆకాంక్ష హాట్ వోకల్ ఫర్ లోకల్"ఉత్పత్తుల ప్రదర్శన

## అమ్మకపు మహోత్సవం ఘనంగా ప్రారంభం

**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 30 (ప్రజాజ్యోతి):**"వోకల్ ఫర్ లోకల్" నినాదంతో నితి ఆయోగ్ ఆధ్వర్యంలోని ర్వహించబడుతున్న ఆకాంక్ష హాట్ ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకపు మహోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమం ఆకాంక్ష హాట్ –వోకల్ ఫర్ లోకల్ అని అన్నారు. జూలై 30 నుండి ఆగ స్టు 3 వరకు ఉంటుందని తెలి పారు. ఉదయం 10.30 సా యంత్రం 5.00 ఉంటుందని అన్నారు. ఆదిలాబాద్‌లోని టిటిడి కళ్యాణ మండపం, అది లాబాద్ లో ఈ కార్యక్రమం ఉం టుందని ఆయన అన్నారు. ప్ర దర్శనలో ఉత్పత్తులు గిరిజన తేనె, మిల్లెట్ బిస్కెట్లు, జ్యూట్ బ్యాగులు మొదలైనవి అన్నా రు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐ ఏ ఎస్ తెలిపారు.జిల్లా కేంద్రం లోని టిటిడి కళ్యాణ మండపంలో ఈ ప్రదర్శన ప్రారంభ కార్యక్రమం జరిగింది. కలెక్టర్ రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ స్టాల్స్ సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన ఉత్పత్తుల తయారీ విధానాలను వివరంగా తెలుసుకు న్నారు. ఈ ప్రదర్శనలో జిల్లా మహిళా స్వయం సహాయక బృందాలు (ఎస్‌ఎచ్‌జిఎస్), ఆదివాసీ కళాకారులు, గ్రామీ ణ పారిశ్రామికులు తయారు చేసిన మహువ లడ్డు, మిల్లెట్ బిస్కెట్లు, గిరిజన తేనె, చేతితో తయారైన జ్యూట్ బ్యాగులు వంటి అనేక సంప్రదాయ, స్వదేశీ ఉత్పత్తులు ప్రదర్శించబ డ్డాయి.ఈ కార్యక్రమం జూలై 30 నుండి ఆగస్టు 3, 2025 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు కొన సాగుతుంది. ఈ సందర్భంలో కలెక్టర్ మాట్లాడుతూ "మన గ్రామీణ పారిశ్రామికు లను ప్రోత్సహించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,వారు తయారు చేస్తు న్న స్థానిక ఉత్పత్తులను చూసి, కొనుగోలు చేసి, వారికి మ ద్దతు ఇవ్వాలి," అని పిలుపు నిచ్చారు. ఈ విషయాన్ని ప్రజలు విస్తృతంగా వినియో గించు, కుని, స్థానిక పారి శ్రామిక రంగ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్య క్రమంలో జడ్పీ సీఈవో జితేం దర్ రెడ్డి, ఆర్‌డిఓ రవీందర్, జిల్లా అధికారులు నీతి ఆయో గ్ రాహుల్, పాల్గొన్నారు.

# సాధార్మాట్‌ను సస్యశ్యామలం చేస్తా ఎమ్మెల్యే బొజ్జ పటేల్

### ఖానాపూర్‌లో సదర్మాట్ నీటి విడుదల



**ఖానాపూర్ జూలై 30 (ప్రజా జ్యోతి )**
ఖానాపూర్ కడెం మండలాల రైతంగానికి జీవన ఆధారమైన సదర్ మట్ కెనాను సస్య శామలం చేస్తామని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు బుధవారం ఖానాపూర్ మండలంలోని మేడం పల్లి ప్రాంతంలో గల సదర్ మాట్ కెనాల్ నీటిని విడుదల చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యానికి గురిచేసిన కెనాల్అన్ని రకాలుగా అభివృద్ధిచేసి తీరుతామన్నారు పక్క నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో నిర్మించిన సదర్ మాట్ బ్యారేజ్ నుండి ఈ ప్రాంత రైతులకు సమృద్ధిగా నీరందెందుకు ప్రత్యేకంగా ఏడు కిలోమీటర్లకెనాల్ నిర్మాణానికి కృషి చేస్తామనిఅన్నారు రైతుల నీటిని సక్రమంగా వాడుకొని పంటలు పండించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్ వైస్ చైర్మన్ మాజీద్ మాజీ మున్సిపల్ చైర్మన్లు అంకం రాజేందర్ రాజురా సత్యం మాజీ మార్కెట్ చైర్మన్ కడార్ల గంగ నరసయ్య ఎస్ ఎస్ అధ్యక్షులు సత్యం రెడ్డి జంగిల్ శంకర్ ఆకుల వెంకట్ గౌడ్ జన్నారం శంకర్ లక్ష్మీకాంతం గౌడ్ మాజీవైస్ ఎంపీపీ తోట సత్యం తో పాటు పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వివాహ శుభాకార్యానికి హాజరైన గజానంద్ నాయక్



**నార్నూర్ , జూలై 30 (ప్రజాజ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన నేతకానీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సోంబాయి రిటైర్డ్ ఉపాధ్యాయులు దుర్గే నారాయణ్ దంపతుల కుమారుడి వివాహ వేడుకలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో కలిసి సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లిజడ్పీ మాజీ చైర్మన్ జనార్దన్ రాథోడ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీరాం జాదవ్, జేఏసీ మాజీ చైర్మన్ ఉత్తం రాథోడ్, మాజీ జడ్పీటీసీ హేమలత బ్రీజులాల్, పంచాయతీ రాజ్ ధర్మేందర్ ఆడే బాలాజీ కాంబ్లె, చౌహన్ యశ్వంత్ రావ్, దళిత రత్న నర్సింగ్ మోరే, సురేష్ ఆడే, మాజీ ఎంపీటీసీ పరమేశ్వర్, మాజీ ఎంపీటీసీ రుక్మబాయి కాంతారావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మెస్రం హన్మంత్ రావ్, దుర్గే మహేందర్, చంద్రశేఖర్ లోఖండే, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాసీం, దుర్గే కేశవ్ రావ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులు బదిలీలు సహజమే

### తాసిల్దార్ రాజలింగం



**నార్నూర్, జూలై 30 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ఉద్యోగాలు బదిలీలు పదవి విరమణ సహజమేని తాసిల్దార్ రాజలింగం అన్నారు బుధవారం ఐకెపి కార్యాలయంలో పనిచేస్తున్న ఏపిఎం మైసా రమేష్ ఆత్మీయ వేడుకల్లో హాజరై సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగస్తులు మంచిగా పని చేస్తే మంచి గుర్తింపు ఉంటుందన్నారు ఆయన చేసిన సేవలు మరిచిపోలేమని అన్నారు ఎక్కడికి వెళ్ళినా ప్రజల్లో అందుబాటులో ఉండి వారికి సేవలు అందించాలని కోరారు ఆత్మీయ వేడుకల్లో ఎంపీడీవో గంగా సింగ్ డిపిఎం నాను సీసీలు సంతోష్ శ్రీరామ్ కిషన్ సంతోష్ రేవయ్య తుకారం మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఆవు మృతి



**దండేపల్లి, జూలై 30 (ప్రజాజ్యోతి):** మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన శాతరాజు ఆశయ్య అనే రైతుకు చెందిన ఆవు బుధవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందింది. రైతు తన రెండు గేదెలను మేత కోసం తీసుకు వెళ్తుండగా ఆవు మేత మేస్తుండగా కరెంటు పోల్‌కు తగిలి పొలంలో ఆవు పడిపోయిందన్నారు.కరెంటు పోల్ పై వైరు ఊడిపడి స్తంభం రాడుకు తగలడంతో షాక్ వచ్చినట్లు గుర్తించారు. 80 వేల విలువగల ఆవు మృతి చెందడంతో నిరుపేద రైతు లబోదిబోమంటూ బోరున విలపించాడు.సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తనను ఆదుకోవాలని రైతు ఆవేదనతో తెలిపారు.

# పట్టుపడ్డ గంజాయి పోలీసుల ఆధీనంలో స్మగ్లింగ్ వ్యక్తులు



**కొమురం భీం జిల్లా , జూలై 30 (ప్రజాజ్యోతి):** కొమురం భీం జిల్లా వాంకిడి మండల కేంద్రంలో పట్టుపడ్డ గంజాయి పోలీసుల ఆధీనంలో గంజాయి స్మగ్లింగ్ వ్యక్తులు మండల కేంద్రంలోని ఇందాని ఎక్స్ రోడ్ వద్ద గంజాయి తరలిస్తున్నారన్న పక్కా సమాచారం మేరకు పోలీసులు తనిఖీల భాగంగా సుమారు రెండు కిలోల పైబడి గంజాయిని సాధీనం చేసుకున్న పోలీసులు ఇట్టి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# విద్యార్థి ఆత్మహత్య కలకలం



### రిమ్స్‌లో మెడికో విద్యార్థి ఆత్మహత్య

### ర్యాగింగ్ భూతమే కారణమంటున్న పరిశీలకులు

### విద్యార్థి సెల్ ఫోన్ స్వాధీనం– పోలీసుల విచారణ

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 30 (ప్రజాజ్యోతి):** పరీక్షలు త్వరలో జరగనున్న నేపథ్యంలో విద్యార్థి ఆత్మహత్య కలకలం రేపింది. రాజీవ్ గాంధీ ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అదిలాబాద్ కళాశాలలో బుధవారం తెల్లవారు జామున ఓ విద్యార్థి ఆ త్మహత్య చేసుకున్నాడు. ఎంబిబి ఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి సాహెల్ చౌదరి (23) ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతుంది. రాజస్థాన్ లోని జైపూర్ జాట్‌కు చెందిన సాహెల్ చౌదరి 2023–24 బ్యాచ్‌కు చెందినవాడు. రిమ్స్ బాయ్స్ హాస్టల్‌లో ఉంటున్న సాహెల్ తన హాస్టల్ గదిలో ఎవరూ లేని సమయంలో విండో కర్టెన్లుతో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఉదయం దాదాపు 11 గంటల సమయంలో మృతి చెందినట్లు తోటి విద్యార్థులు తెలిపారు. గదికి వచ్చి చూడగా అందులో సాహెల్ ఉరి వేసుకుని వేలాడుతూ ఉన్నాడని, అయినప్పటికీ చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెం దినట్లు తెలిపారు. వచ్చే ఆగష్టు 2 తేదీ నుంచి ఎంబిబిఎస్ రెండో సంవత్సరం పరీక్షలు జ రుగనున్నాయి. ఈ పరీక్షలు తో మానసిక ఒత్తిడి కారణంగా ఆత్మహత్య చేసుకొని ఉంటాడని తోటి విద్యార్థులు భావి స్తున్నా రు. గత సంవత్సరం మొదటి సంవత్సరంలో విద్యార్థి చాలా హుషారుగా, క్లెవర్‌గా ఉన్నాడని, మొదటి సంవత్సరం పరీక్షలు ఉత్సాహంగా రాశాడని, మొదటి సంవత్సరంలో అన్ని సబ్జెక్టుల్లోను ఉత్తీర్ణత సాధిం చాడని రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ తెలిపారు. విద్యార్థి మృతి పట్ల విచారణ జరిపిస్తున్నామని, త్రిసభ్య కమిటీని నియమించి విచారణ జరుపుతున్నామని చెప్పారు. పరీక్షల ఒత్తిడి కారణంగానేఆత్మహత్య చేసుకొని ఉండొచ్చు అని తోటి విద్యార్థులు చెబుతుండగా బయట మరో కారణం విని పి స్తోంది. కళాశాలలో గత కొంత కాలం నుంచి ర్యాగింగ్ భూతం విద్యార్థులను వేధిస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు సీనియర్లు జూనియర్లను ర్యాగింగ్ చేస్తూ భయ భ్రాంతులకు గురి చేస్తూ ఉంటారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో తీవ్ర భయం ధోలణకు జూనియర్ లు గుర వుతున్నారని, ఈ ర్యాగింగ్ భూతం వల్ల గతంలో కొందరు విద్యార్థులు కూడా ఇక్కడి నుం డి చదువు మానేసి వెళ్లిపోవ డం జరిగిందని తెలుస్తోంది. ఈ ర్యాగింగ్ వల్ల మానసిక క్షోభకు గురై సాహెల్ ఆత్మహత్య చేసు కుని ఉంటాడని పలువురు భా విస్తున్నారు. మృతుడి దగ్గర లభించిన సెల్ ఫోన్ ఆధారంగా విచారణ జరుపుతున్నామని, విద్యార్థి ఆత్మహత్యకు గల కా రణాలు ఇంకా తెలియ రాలేదని, కేసు నమోదు చేసి అన్ని కో ణాల్లో దర్యాప్తు జరుపుతున్నట్లు టూ టౌన్ సిఐ కరుణాకర్ తెలిపారు.



### విద్యార్థి ఆత్మహత్య బాధాకరం

### ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్ రిమ్స్ మెడికల్ కాలేజీలో సెకండ్ ఇయర్ చదు వుతున్న విద్యార్థి సాహిల్ చౌద రి ఆత్మహత్య చేసుకోవడం చా లా బాధాకరమని ఎమ్మెల్యే పా యల్ శంకర్ అన్నారు. బుధ వారం రిమ్స్ ఆస్పత్రిలో సాహె ల్ మృత దేహాన్ని సం దర్శించా రు. అనంతరం తోటి విద్యార్థు లతో మాట్లాడి ఘటనకు సం బంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎగ్జామ్ షె డ్యూల్ ముందు రావడం తో సాహిల్ ఆందోళన చెందాడని తోటి విద్యార్థులు తెలిపారని అన్నారు. బాధిత కుటుంబ స భ్యులు రాజస్థాన్ నుండి బయలుదేరి ఆదిలాబాద్ కు వ స్తున్నారని తెలిపారు. భౌతిక కాయాన్ని రాజస్థాన్ కు పంపే విధంగా అన్ని ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం చేపడుతుంద న్నారు. అదేవిధంగా వసతి గృహంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తాన న్నారు. ఎమ్మెల్యే వెంట బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సిరా పండగ



**బజార్హత్నూర్ , జూలై 30 (ప్రజాజ్యోతి):** బజార్హత్నూర్ మండల కేంద్రంలో ఆదివాసులు సిరా పండుగ అనేది తెలంగాణలోని ఆదివాసి తెగలు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. దీనిని “భూమి పండుగ “అని కూడా అంటారు. ఈ పండుగ పంటలు బాగా పండాలని. వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రకృతి దేవతలను పూజించే ఒక సాంప్రదాయ పండుగ ఈ పండుగను సాధారణంగా నాగుల పంచమి పండగ అయిన తర్వాత మరుసటి రోజు ఆదివాసి అందరూ కలిసి సీరా పండుగను జరుపుకున్నారు. ఈ పండుగను ప్రతి ఒక్కరు కలిసి జరుపుకోవడం ద్వారా సమష్టి తత్వాన్ని ఐక్యతను చాటరు. ఆదివాసిలకు ప్రకృతి ఎంతో ముఖ్యమైనది. అందుకే ప్రకృతి దేవతలను పూజించి పంటలు బాగా పండాలని వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకుంటారు. ఈ పండగలో భాగంగా కొన్ని ప్రత్యేక ఆచారాలుపాటిస్తారు. గ్రామ పొలిమేర్లలోని అడవిలో ఉన్న దేవతలను పూజిస్తారు ప్రత్యేక భోజనాలు తయారు చేసి నైవేద్యంగా సమర్పించి సిరా పండగను ఘనంగా నిర్వహించారు.

## 4న ఆదిలాబాద్‌కు మందకృష్ణ మాదిగ

### నేడు ఎమ్మార్పీఎస్, విహెచ్‌పిఎస్ జిల్లా అత్యవసర సమావేశం

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 30 (ప్రజాజ్యోతి):** ఎమ్మార్పీఎస్, విహెచ్ పిఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆగస్టు 4న ఆదిలాబాద్ కు రానున్నారని, ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్ లో జరుగ ను న్న వికలాంగుల, ఆసరా, చే యూత పెన్షన్ దారుల సన్నా హక గర్జన సభకు ముఖ్య అతి థిగా వస్తున్నారని జిల్లా అధ్య క్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభను జయప్రదం చేయడం కోసం నేడు అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక కొమరం భీమ్ చౌరస్తా సమీపంలో ఎమ్మా ర్పీఎస్ కార్యాలయంలో ము ఖ్య కార్యకర్తల అత్యవసర స మావేశం ఉంటుందని, ఈ స మావేశానికి అందరూ మధ్యాహ్నం 12 గంటలకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జి ల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, వీహెచ్పీఎస్ జిల్లా అ ధ్యక్షులు కల్లేపల్లి ప్రేమ్ రాజ్ ఒక ప్రకటన విడుదల చేశారు.

## అటవీ ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో వేగంపెంచాలి

### కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూలై 30 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని అటవీ, గిరిజన ప్రాంతాల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. అటవీ ప్రాంత అభివృద్ధికి మంజూరైన పనులు, లభించిన అటవీ అనుమతులు, చేపట్టిన పనుల పురోగతిని అధికారుల వద్ద నుండి వివరంగా తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గిరిజన ప్రాంతాలు, తండాల అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతులు, రోడ్లు, వంతెనలు, డ్రైనేజీ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అయా ప్రాంతాల్లో అవసరమైన చోట్ల అటవీ, ఆర్ అండ్ బి అధికారులు సంయుక్తంగా సర్వేలు నిర్వహించాలని పేర్కొన్నారు. నిర్మాణ పనుల కోసం




సంబంధిత అటవీ అనుమతులు తప్పనిసరిగా పొందాలని సూచించారు. పునరావాస గ్రామాల ప్రజలకు ప్రభుత్వం అందించే అన్ని రకాల సౌకర్యాలు అర్హులకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసర మైన చోట్ల నగదు, భూములు తదితర పరిహారాలు అందజేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఎఫ్ఓ నాగినిబాను, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఆర్ అండ్ బి, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా మల్లెపూల నరసయ్య

**బజార్ హత్నూర్, జూలై 30 (ప్రజాజ్యోతి):** అదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా బజార్ హత్నూర్ మండలంలోని దేగామ గ్రామానికి చెందిన మల్లెపూల నరసయ్య గత 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు. నేను నా చదువు. ఎంఏ.పిహెచ్‌డి పూర్తి అయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అభిమాని అయిన మా తండ్రిగారి ప్రోత్బలంతో 1990లో కాంగ్రెస్ పార్టీలో చేరాను చురుకుగా పనిచేస్తూ పార్టీ పెద్దల సహకారంతో జిల్లా కాంగ్రెస్ కమిటీ డిసిసి మెంబర్గా కార్యదర్శిగా ఉపాధ్యక్షునిగా అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు 2000 మరియు 2019 సంవత్సరంలలో జిల్లా పరిషత్ మెంబర్గా రెండుసార్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొంది గత సంవత్సరం వరకు కొనసాగించాను. జిల్లా పరిధిలో జరిగిన అన్ని ఎంపీ మరియు ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో జరిగిన దాదాపు ప్రతి సమావేశములో పాల్గొన్నాను. కావున గత 35 సంవత్సరాలుగా పార్టీకి నేను చేసిన సేవలను గుర్తించి నాకు జిల్లా స్థాయిలో నామినేటెడ్



పదవి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఇచ్చిన నజరానా లాంటిది అని అన్నారు. నేను బ్యాచలర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ కూడా చదివాను అన్ని అర్హతలు ఉన్నా నాకు నేను చేసిన సేవలను గుర్తించి నాకు జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నియమితులైనందుకు కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మరియు ఆయా మంత్రులకు, ఎమ్మెల్యేలకు పార్టీ శ్రేయోభిలాషులకు, పార్టీ అభిమానులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి అభివందనలు తెలిపారు. అనంతరం మీడియా మిత్రులు అందరూ కలిసి గ్రంథాలయ చైర్మన్ కు శాలువాతో సన్మానించారు ఆయన వారికి కృతజ్ఞ తలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీకి మరింత చురుకుగా నా సేవలను అందిస్తానని ప్రజల పట్ల సేవ చేస్తానని అన్నారు.

# మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

**రూరల్ మండలంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పర్యటన**

**దిమ్మ గ్రామంలో రహదారుల నిర్మాణానికి భూమి పూజ**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 30 (ప్రజాజ్యోతి):** మారుమూల గ్రామీణ ప్రాంతా ల మౌలిక సమస్యల పరిష్కా రం కోసం ప్రత్యేక దృష్టి సారిం చి కృషి చేస్తున్నామని, నియో జకవర్గాన్ని అభివృద్ధి పరచడ మే తన ముందున్న లక్ష్యం అ ని ఆదిలాబాద్ శాసన సభ్యు లు పాయల్ శంకర్ అన్నారు. బుధవారం అదిలాబాద్ రూర ల్ మండలం దిమ్మ గ్రామంలో రూ. 7 లక్షల వ్యయంతో రహ దారి నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభిం చారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సమక్షంలో పలువు రు బిజెపి లో స్వచ్ఛందంగా చే రారు. దిమ్మ గ్రామాన్ని గత పా లకులు పట్టించుకోలేదని,తమ గ్రామ సమస్యల పరిష్కారం చూపాలని ఎమ్మెల్యేకు





విన్న వించారు. సమస్యల పరిష్కా రానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ హా మీ ఇచ్చారు. సామాన్యకుటుం బం నుంచి వచ్చిన తనకు అం దరి సమస్యలు తెలుసని అ న్నారు. తాను చేస్తున్న అభివృ ద్ధి పనులను ఓర్వలేక రాజకీ య నిందలు మోపుతున్నారని మండిపడ్డారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రి గా, పదేళ్లు అధికారంలో ఉన్న వ్యక్తి ఎలాంటి అభివృద్ధి చేయ లేదన్నారు. వర్షాకాలంలో రై తులు పడుతున్న ఇబ్బందులు చూసి అసెంబ్లీలో గళం ఎత్తడం వల్లే పొలంబాట కార్యక్రమం చే పట్టడం జరిగిందన్నారు. ఈ కా ర్యక్రమంలో బిజెపి నాయకులు భూమన్న, నరేష్ రెడ్డి, రమణ, అశోక్ రెడ్డి, రత్నాకర్ రెడ్డి, మ యూర్ చంద్ర గ్రామస్తులు శ్రీని వాస్ రెడ్డి మహేందర్ రెడ్డి ప సుపుల రాజు, ఆలూరు రాయ ల్ రెడ్డి తదితరులు పాల్గొన్నా రు.

# రెసిడెన్షియల్ స్కూల్స్ ఆకస్మిక తనిఖీ

**ఖానాపూర్ జూలై 30( ప్రజా జ్యోతి )** ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఉత్తమ విద్య, వసతులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. బుధవారం ఖానాపూర్‌లోని ప్రభుత్వ గిరిజన బాల, బాలికల వసతి గృహాలను ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని నాణ్యమైన విద్యను అందించాలని అధికారులను ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు, ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించాలని సూచించారు. సిలబస్‌ను నిశ్చిత సమయంలోగా పూర్తి చేయాలని చెప్పారు. వంటగదిని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలన్నారు. కూరగాయలు, వంట సామాగ్రిని పరిశుభ్రంగా నిల్వ ఉంచాలన్నారు. పాఠశాలల పరిసర ప్రాంతాల్లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. విద్యార్థుల కు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా, తక్షణమే మెరుగైన చికిత్స



అందించాలన్నారు. రాత్రి వేళల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులకు అందుబాటులో ఉండాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, వసతి గృహాల్లో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తోందని తెలిపారు. అధికారులందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వసతి గృహాల్లో సమస్యలు తలెత్తిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురా వాలని సూచించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, తహసీల్దార్ సుజాత, ఎంపిడిఓ సునీత, పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందితునికి సంవత్సరం జైలు శిక్ష

- **రూ 5000/- జరిమానా**
- **జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.ప్రభాకర్ రావు**
- **2023 సంవత్సరంలో గుడి హత్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు**
- **పోలీసు అధికారులను, లైసెన్ అధికారి, సిడిఓలను అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపిఎస్**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 30 (ప్రజాజ్యోతి):** ఒక హత్యాయత్నం కేసులో నిందితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష తోపాటు 5000 జరి మానా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి కే. ప్రభాకర్ రావు విధి స్తూ తీర్పు వెలువరించారు. కోర్టు లైసెన్ అధికారి ఎం గంగా సింగ్ తెలిపిన వివరాల ప్రకా రం గుడిహత్నూర్ మండలం మన్నూరు గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడు సిందే రాహు ల్ గుడిహత్నూర్ పోలీస్ స్టేష న్ లో ఫిర్యాదు చేయగా, బాధి తుడు పేర్కొంటూ నిందితుడు ముర్కుటే సాయినాథ్ (21) S/O బాలాజీ, అదే గ్రామానికి చెం దిన వ్యక్తి, బాధితుడు అయిన ఫిర్యాదుదారు సోదరులకు షిం డే ముకుంద్ తరచూ ఇంటి స్థ లం విషయంలో గొడవలు జరు గుతూ ఉండేవని, ఈ క్రమంలో నే తేదీ 07.09.2023 న ఉద యం 10 గంటల సమయంలో ఇంటి స్థలం గురించి మురు క్కుటే శశికళతో మాట్లాడుతుం డగా నేరస్థుడు ముర్కుటే సా యినాథ్ బాధితుడు అయిన టువంటి షిండే ముకుంధ్ ను చంపాలనే ఉద్దేశంతో తల వె నుక భాగంలో కొడవలితో కొట్ట గా గాయాలు అయి హాస్పిటల్ కు తరలించడం జరిగింద న్నా రు. ఈ విషయంపై అప్పటి ఎ స్సై ఇమ్రాన్ క్రైమ్ నెంబర్ 12 6/23 తో సెక్షన్ 307 తో కేసు నమోదు చేసి విచారణ జరిపి కోర్టు నందు చార్జిషీట్ దాఖలు చేయగా, కోర్టు డ్యూటీ అధికా రి బి రవీందర్ రెడ్డి పదిమంది సాక్షులను కోర్టులో హాజరు పరచగా పిపి రహీం కేసును వా దించగా బుధవారం గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు కు నిందితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష మరి యు ఐదువేల రూపాయల జరి మానా విధించడం జరిగిందని కోర్టు లైసన్ అధికారి తెలిపా రు. ఇట్టి విషయంపై కోర్టు నం దు నిందితులకు శిక్ష పడటం లో కీలకపాత్ర పోషించిన పోలీ సు సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## నేటి నుంచి ప్రారంభం కానున్న

# "ఆకాంక్ష హ్యాట్" హస్తకళల ప్రదర్శన

**అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , జూలై 30 (ప్రజాజ్యోతి):** పట్టణంలోని అంబేద్కర్ భవనంలో నేటి నుంచి "ఆకాంక్ష హ్యాట్" పేరుతో హస్తకళల ప్రదర్శన, కార్యక్ర మాలు ప్రారంభమవుతాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నీతి ఆయోగ్ ఆకాంక్ష హ్యాట్ కార్యక్రమాలలో భాగంగా నిర్వహించబడుతుందని తెలిపారు. ఆగస్టు 4వ తేదీ వరకు 5 రోజుల పాటు జరుగనున్న ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు స్వయంగా తయారు చేసిన హస్తకళల ఉత్పత్తులను ప్రదర్శించి, విక్రయించనున్నారని తెలిపారు. కార్యక్రమ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్, ఖానాపూర్ శాసనసభ్యులు, జిల్లా అధికారులు, ఇతర విశిష్ట అతిథులు హాజరవుతారని చెప్పారు. గతంలో పెంబి మండలంలో నిర్వహించిన నీతి ఆయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ కార్యక్రమంలో హెల్త్ అండ్ న్యూట్రిషన్ విభాగంలో ప్రదర్శించిన అత్యుత్తమ సేవలకు గాను జాతీయ స్థాయిలో కాంస్య పతకం లభించిందని అదనపు కలెక్టర్ తెలిపారు. దీనిని పురస్కరించుకుని రేపటి ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంస్య పతక విజేతలైన పెంబి మండల అధికారులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, స్వయం సహాయక మహిళలు. ఇతర ఫ్రంట్‌లైన్ సిబ్బందిని జిల్లా స్థాయిలో సన్మానించనున్నట్టు వెల్లడించారు. ఈ ఘనత జిల్లాకు గర్వకారణమని, వారి సేవలను గుర్తించి రాష్ట్ర స్థాయిలో జరగబోయే ప్రశంసా కార్యక్రమంలో జిల్లా ప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని కోరుతూ, జిల్లా ప్రజలు హస్తకళల ప్రదర్శనను ప్రోత్సహించాలని అదనపు కలెక్టర్ కోరారు.

# మహారాష్ట్ర నుంచి వచ్చిన వారికి ఎస్టీ ధ్రువీకరణ పత్రము మంజూరు చేయవద్దు

**బిజెపి మండల అధ్యక్షులు బిక్కు రాథోడ్**



**నార్నూర్, జూలై 30 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రములోని ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న నార్నూర్ మండలము మహారాష్ట్ర రాష్ట్రము కొన్ని కిలోమీటర్ల దూరంలోనే ఉండటం వల్ల తెలంగాణ ప్రభుత్వము ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాల కు కొంతమంది మహారాష్ట్ర ప్రజలు ఆకర్షితులై నార్నూర్ మండలానికి తరలిరావడం జరుగుతున్నది వారికి ఈ పథకాలే కాకుండా మహారాష్ట్రలో బీసీలుగా ఉన్న కొంతమంది నార్నూర్ మండలానికి వచ్చి ఎస్టీ లంబాడాలుగా చలామణి అవుతున్నారు వ్యవసాయం రీత్యా కూలి పని కోసం వచ్చి ఇక్కడే స్థిరపడి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే అన్ని సంక్షేమ పథకాలకు మహారాష్ట్ర వాసులు అర్హులుగా చలామణి అవుతున్నారన్నారు దింతో పాటు ఎస్టీ ధ్రువీకరణ పత్రము తీసుకోని ఉద్యోగాలు కూడా పొందుతున్నారని విమర్శించారు 1950 నుంచి ఎవరైతే నివసిస్తున్నారో వారికే ఎస్టీ ధ్రువీకరణ పత్రము మంజూరు చేయాలనీ స్థానిక తాసిల్దార్ రాజలింగం వినతి పత్రము ఇచ్చారు వీరితో పాటు చవాన్ భారత్ సంతోష్ సత్తెపాల్ ప్రకాష్ శ్రీధర్ ధర్మరక్షక్ శ్రీకాంత్ తదితరున్నారు.

# గంగాయిపేటలో అన్నదానం



**ఖానాపూర్ జులై 30(ప్రజా జ్యోతి)** లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ డాక్టర్ గట్మనేని బాబూ రావు జన్మదిన సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నదాత ఆధ్వ ర్యంలో మండలంలోని కుగ్రామం గంగాయిపేటలో అన్నదాన కార్యక్ర మం నిర్వహిం చారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ అన్నదాత అధ్యక్షుడు లయన్ సాదుల వెంకట స్వామి మాట్లాడుతూ ప్రపంచంలో అన్నదానాన్ని మించిన దానం లేదని అన్నారు. తోటి వారి ఆకలి తీర్చటం కంటే గొప్ప విషయం మరొకటి లేదని, ఈ ఉద్దేశ్యంతోనే బాబూరావు ప్రతి సంవత్సరం వందకు పైగా క్లబ్బుల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాఛమల్ల రాజశేఖర్, కోశాధికారి పీసర రాంఛందర్, డి.సిలు పాలెపు సుదర్శన్,అయిల్నేని సంజీవరావు,డైరెక్టర్ మహాజన్ జితెందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని అమలు చేయాలి

- పట్టణంలో మరింత పటిష్టంగా గస్తీ నిర్వహిస్తూ నేరాల అదుపుకు కృషి చేయాలి
- డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు ని ర్వహిస్తూ ప్రమాదాలను ఆరి కట్టాలి
- రానున్న గణపతి నవరాత్రి ఉ త్సవాలు, పంచాయితీ, ము న్సిపాలిటీ ఎన్నికలకు ప్రతి ఒ క్కరు సంసిద్ధంగా ఉండాలి
- జిల్లాలో ఎలాంటి గాంజాయి లభించకుండా కట్టుదిట్టమైన చర్యలు అవలంబించాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్






**ఆదిలాబాద్ బ్యూరో , జూలై 30 (ప్రజాజ్యోతి):** స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ లో గల సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పిఎస్ అధ్యక్షతన జిల్లా పోలీ సు అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిబ్బంది ఉద్దేశించి మా ట్లాడుతూ ప్రజలలో పోలీసుల నమ్మకాన్ని పై మరింతగా పెం పొందించేందుకు పోలీసులు బాధ్యతగా వ్యవహరిస్తూ పోలీ స్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా వ్యవ హరిస్తూ పరితగతిన సమస్య ల పరిష్కారానికి కృషి చేయా లని సూచించారు. అదేవిధం గా పట్టణంలో రాత్రి సమయా లలో ప్రతిష్టంగా పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తూ అనవసరంగా రోడ్లపై తిరిగే వారిని కట్టడి చేయాలని, రాత్రి సమయాలలో వ్యాపార సముదాయాలు మూసి వేసే విధంగా చూడాల న్నారు. రానున్న గణపతి నవ రాత్రి ఉత్సవాలు,పంచాయితీ, మున్సిపాలిటీ ఎన్నికలకు ప్రతి ఒక్కరు సంసిద్ధంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా ప్రతి గ్రా మాన సందర్శిస్తూ పోలీసు మీ కోసం కార్యక్రమాలు నిర్వహి స్తూ పోలీసుల పట్ల నమ్మకం పెంపొందించే విధంగా కృషి చే యాలన్నారు. పోలీసులకు సం బంధించిన గ్రామాలలో ఎలాంటి సమస్యలున్న అధికా రుల దృష్టికి తీసుకురావాలని సూ చించారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యకలా పాలు జరగకుండా గంజాయి, మట్కా, పేకాట, లాంటివి నిర్వ హించకుండా పటిష్టమైన చర్య లు చేపట్టాలన్నారు. విసిబుల్ పోలీసింగ్ ద్వారా నేర నియం త్రణ జరుగుతుందని తెలిపా రు. రాత్రి సమయాలలో అను మానాస్పద వ్యక్తుల వేలిము ద్రలను సేకరించాలని సూచిం చారు. గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కష్టపడుతూ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. గంజాయి సేవించేవారిని, పం డించే వారిని రవాణా చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ కేసులు నమోదు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణలో కీలక పాత్ర పోషి స్తున్న వర్తికల్ను ఖచ్చితంగా అమలు చేయడం వల్ల పోలీస్ స్టేషన్ నిర్వహణ సులువుతోం దని సూచించారు. కోర్టు కేసుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ న్యా యస్థానాల నందు శిక్షలు ప డేవిధంగా దర్యాప్తులను చే యాలని సూచించారు. పట్ట ణంలో మరియు జిల్లా వ్యాప్తం గా ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా డయల్ 100 , బ్లూ కోర్టు సి బ్బందితో పర్యవేక్షించాలని సూచించారు. రౌడీ షీట్స్, సస్పె క్ట్ షీట్స్ నమోదైన వారిని తర చూ తనిఖీ చేస్తూ ఉండాలని సూచించారు. జిల్లాలో నమో దైన కేసుల ప్రస్తుత స్థితిగతు లు కోర్టులలో చార్జ్ షీట్ దాఖ లు చేయవలసిన కేసుల వివ రాలు క్షుణ్ణంగా ప్రతి ఒక్క పోలీ స్ స్టేషన్ అధికారితో అడిగి తెలుసుకుని కేసుల దర్యాప్త వివరాల పై సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రా వు, ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, డీఎస్పీలు పో తారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, హసీబుల్లా, సిహెచ్ నాగేం దర్, కమతం ఇంద్ర వర్ధన్, ఇ న్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, డి సి ఆర్ బి, ఐటి కోర్, ఎన్ఐబి, ఫింగర్ప్రింట్, కమ్యూనికేషన్, రిజర్వ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పశువులకు సకాలంలో చికిత్సలు అందించాలి

**పశువుల చికిత్సలకు వైద్యా ధికారులు అందుబాటులో ఉండాలి**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 30 (ప్రజాజ్యోతి):** పసుపు విద్య అధికారులు పశువులకు సకాలంలో చికిత్స లు అందించాలి అని రైతులకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలి పారు. బుధవారం పశుసంవర్ధక శాఖ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా జిల్లాలోని పశు వైద్య అధికారులతో , బ్యాంకర్స్తో సమావేశం ఏ ర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా ముఖ్యంగా ఎన్ ఎల్ ఎం, నేషనల్ లైఫ్ మిషిన్లో భాగంగా 31 యూనిట్స్కు సంబంధించిన జిల్లాలోని లబ్ధి దారులు సంబంధిత బ్యాంక్ మేనేజర్లు ఎల్డిఎంలతో యూనిట్ మంజూరులో జాప్యం గురించి కలెక్టర్ గఆరా తీశారు. జిల్లాస్థాయిలో కాకుండా రాష్ట్ర స్థాయిలో నేషనల్ లెవెల్ లో ప్రాబ్లమ్స్ ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడి లబ్ధిదారులకు యూనిట్ సాంక్షన్ చేయాలనీ ఆదేశాలు ఇచ్చారు. బ్యాంకర్స్ కూడా సిబిల్ సమస్యకు పరిష్కారం చూపుతూ మంజూరుకు సహా యపడతామని సహాయం చే యగలుగుతామని కలెక్టర్కు విన్నవించారు. 15 ఆగస్టులోపు లబ్ధిదారులకు యూనిట్స్ మంజూరు చేసిన సంబంధిత బ్యాంక్ మేనేజర్లకు స్వతంత్ర దినోత్సవం రోజున లబ్ధిదారుల తోపాటు బ్యాంక్ మేనేజర్ ద్వా రా మంజూరి పత్రం ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.వర్షాకాలం దృష్ట్యా పశు వులకు వచ్చే వ్యాధుల విష యమై పశుసంవర్ధక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. కుక్క కాటు వలన ప్రమాదం నిమి త్తం మునిసిపాలిటీలో గల బం గారుగూడలో ఉన్న హెల్త్ సెంట ర్ లో కుటుంబ నియంత్రణ కొరకు మునిసిపాలిటీ అధి కా రులతోమాట్లాడి ఆపరేషన్ కొ రకు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్స్ ఎల్డిఎం, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ కిషన్, డాక్టర్ ఆర్ రామారావు. డాక్టర్ గోపి కిషన్, డాక్టర్ గోవింద్ నాయక్ జిల్లాలోని పశు వైద్యులు, బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకాంక్షిత నుండి అభివృద్ధి వైపుకు తీసుకువెళ్లేలా

# అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**కొమరం భీం జిల్లా ప్రతినిధి, జూలై 30 (ప్రజాజ్యోతి):** సంపూర్ణత అభియాన్లో కొమరం భీమ్ జిల్లా బ్లాక్, తిర్యాణి బ్లాక్ను ఆకాంక్షిత నుండి అభివృద్ధి వైపుకు తీసుకువెళ్లేలా ఉద్యోగులు, అధికారులు సమన్వ యంతో కృషి చేయాలని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి సంపూర్ణత అభియాన్ లో భాగంగా జిల్లా బ్లాక్, తిర్యాణి బ్లాక్ పరిధిలోని క్షేత్రస్థాయి సిబ్బంది అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంపూర్ణత అభియాన్ లో జిల్లా బ్లాక్, తిర్యాణి బ్లాక్ను జాతీయస్థాయిలో 5వ ర్యాంక్ దక్షిణాది రాష్ట్రాలలో మొదటి ర్యాంక్ రావడంతో క్షేత్రస్థాయిలో కృషిచేసిన ప్రతి ఉద్యోగి, అధికారులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఇదే పూర్తిగా బ్లాక్ లను ఆకాంక్షిత నుండి అభివృద్ధి దిశలో తీసుకువెళ్లేందుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. పూర్ణత అభియాన్ పథకం క్రింద వైద్య విద్య, వ్యవసాయ రంగాల అభివృద్ధి, ఆధ్వర్యంలో గర్భి ణులు, బాలింతలు పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడం, వైద్య శాఖ ఆధ్వర్యంలో 30 సంవత్సరాల వయసు దాటిన ప్రతి ఒక్కరికి హైపర్ టెన్షన్, డయాబెటిస్, క్యాన్సర్ వంటి వ్యాధులపై పరీక్షలు నిర్వహించడం విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందజేసి పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు కార్డులు జారీ చేయడం, వ్యవసాయ సాగులో అవసరమైన మందులు, యూరియా మోతాదులో వాడకంపై అవగాహన కల్పించడం, మహిళా సంఘాలలో నమోదు కాని వారిని గుర్తించి సభ్యులుగా చేర్పించి వారందరికీ ప్రమాద బీమా కల్పించడం వంటి వాటిపై క్షేత్రస్థాయిలో పనిచేసే పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ, ఆశ, ఆరోగ్య కార్య కర్తలు, ఎ.ఈ.ఓ. టీచర్ల కృషి ఎంతో ఉందని తెలిపారు. అన్ని శాఖల మధ్య సమన్వయంతో కృషిచేసి అభివృద్ధి వైపు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. సంపూర్ణత అభియాన్ లో జిల్లా, తిర్యాణి బ్లాక్ లను జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకు రావడంలో కృషి చేసిన వారందరికి ప్రపంచ పత్రాలు అందజేశారు. అంతకుముందు ఆకాంక్షత కార్యక్రమ ంలో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించి మార్కెటింగ్ సౌకర్యానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. తిర్యాణి బ్లాక్ మంచి ర్యాంకు సాధించడంలో విశేషంగా కృషి చేసిన సంపూర్ణత అభియాన్ సమన్వయకర్త మణివేలును ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, తిర్యాణి మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్లేష్, మణివేలు, పాల్గొన్నారు





